క్లుప్తంగా

విద్యుత్ మోటార్ల పంపిణీ



మోటార్‌లు అందజేస్తున్న నాయకులు

తాంసి: దళితబస్తీ పథకంలో భాగంగా లబ్ధిదారులకు సాగునీటి కోసం మంజూరైన మోటార్ పంప్‌సెట్‌లను బుధవారం అందజేశారు. పొన్నారి గ్రామానికి చెందిన ఐదుగురు లబ్ధిదారులకు సాగునీటి సదుపాయం కోసం రూ.3 లక్షల విలువ చేసే విద్యుత్ మోటార్, పైప్‌లు, స్టార్టర్‌లు ప్రభుత్వం మంజూర్ చేసింది. కాగా దళితబస్తీ రైతులకు పొన్నారిలో మాజీ వైస్ ఎంపీపీ రఘు, మాజీ సర్పంచ్ అశోక్ అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు రమణ, విలాస్, రైతులు నారాయణ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మహాసభలు జయప్రదం చేయండి



గేట్ మీటింగ్‌లో పాల్గొన్న కార్మికులు

కైలాస్‌నగర్: మున్సిపల్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలను జనవరి 4న నిర్వహించనున్నట్లు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.విలాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ తెలిపారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో కార్మికులతో గేట్ మీటింగ్ నిర్వహించారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి తీర్మానాలు చేస్తామన్నారు. ప్రతీ కార్మికుడు హాజరై మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు నారాయణ రెడ్డి, అశోక్, సురేశ్, శంకర్, లక్ష్మి, పాచ్చిరాం, శాంత పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



ఎంపికైన గురుకుల విద్యార్థినులు

ఇచ్చోడ: మండలంలోని గిరిజన గురుకుల బాలికల కళాశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికై నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రోజరాణి తెలిపారు. అథ్లెటిక్స్‌కు మీనాక్షి, వైష్ణవి, వాలీబాల్‌కు నిఖిత, కబడ్డీ పోటీలకు నందన, కల్యాణి, ఖోఖోలో శీరిష, అనుషలు ఎంపికై నట్లు పేర్కొన్నారు. బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లలిత, గీతాంజలి, పీడీలు స్రవంతి, నందిని, పీఈటీ లలిత విద్యార్థినులను అభినందించారు.

వీడీసీ సభ్యులకు సన్మానం

ఇచ్చోడ: మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో వీడీసీ సభ్యులను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. గ్రామాభివృద్ధి కోసం వీడీసీ సభ్యులు ప్రత్యేక కార్యచరణతో ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షుడు ఏనుగు శ్రీనివాస్‌రెడ్డి, అధ్యక్షుడు చెన్నల మల్లేష్‌రెడ్డి, సలహా సభ్యులు కొండ హరిప్రసాద్, సువర్ణ మహదేవ్, బద్దం పురుషోత్తంరెడ్డి, వెన్నెల కృష్ణ, హన్మంత్‌రెడ్డి పాల్గొన్నారు.

మెపా జిల్లా కార్యవర్గం ఎన్నిక



మహేశ్

ఆదిలాబాద్‌రూరల్: ముదిరాజ్ ఎంప్లాయిస్, ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా కమిటీని బుధవారం హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మెపా జిల్లా అధ్యక్షుడిగా బోథ్ మండలం కౌఠ(బి) గ్రామానికి చెందిన మహేశ్‌ను, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఓరగంటి శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమను ఎన్నుకున్నందుకు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్, ప్రధాన కార్యదర్శి బొట్టపల్లి సంజీవ్‌కుమార్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో ము దిరాజులు మరింత ఐక్యంగా ఉండేలా కృషి చే స్తామన్నారు. ముదిరాజ్ ఉద్యోగుల హక్కుల సాధన కోసం తమవంతుగా పాటుపడతామన్నారు

'సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం'

ఖానాపూర్: తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని మధ్యాహ్న భోజన కార్మికులు పేర్కొన్నారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరాహార దీక్ష బుధవారం ఐదో రోజుకు చేరింది. కార్యక్రమంలో కార్మికులు లక్ష్మి, పద్మ, విజయ, నర్సవ్వ, భాను పాల్గొన్నారు.



ఇచ్చోడలో..



తాంసి: ప్రార్థన చేస్తున్న క్రైస్తవులు



నేరడిగొండ: పాల్గొన్న పాస్టర్, క్రైస్తవులు

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలను బుధవారం క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక చర్చిలకు వెళ్లి ప్రార్థనాలు చేశారు. అనంతరం కేక్‌కట్ చేసి పంచిపెట్టారు. ప్రత్యేకంగా అలంకరించిన పాకలో బాల ఏసును ప్రతిష్ఠించారు. పాస్టర్లు ఏసుక్రీస్తు సందేశాన్ని బోధించారు. చిన్నారులు చేసి సాంస్కృతిక నృత్యం ఆకట్టుకుంది. నేరడిగొండ మండల కేంద్రంలో చర్చిలో ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ హాజరై కేక్‌కట్ చేశారు. అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఉట్నూర్ మండలంలోని పలు చర్చిల్లో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ పాల్గొని కేక్‌కట్ చేశారు.

– సాక్షి, నెట్‌వర్క్



ఉట్నూర్‌రూరల్: కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



ఇంద్రవెల్లి: క్రిస్మస్ వేడుకల్లో క్రైస్తవులు



బేల: కేక్‌కట్ చేస్తున్న పాస్టర్ మేషక్



ఇంద్రవెల్లి: ఏసుక్రీస్తు సందేశం బోధిస్తున్న పాస్టర్



ఉట్నూర్‌రూరల్: ప్రార్థన చేస్తున్న క్రైస్తవులు

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ: ఆధ్యాత్మికంతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్, తెలంగాణ రాష్ట్ర లెక్చరర్ల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్‌లు అన్నారు. మండలంలోని రాజులతండా గ్రామంలో బుధవారం నిర్వహించిన శివ హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో సంతపూజ్య లింబాజీ మహరాజ్‌తో కలిసి కలశ పూజ చేశారు. కార్యక్రమంలో ప్రేమ్‌సింగ్ మహరాజ్, సూరజ్ మహరాజ్, రాంసింగ్ మహరాజ్, మంగలచంద్ మహరాజ్, గులాబ్ మహరాజ్ పాల్గొన్నారు.

- అయ్యప్ప మాలధారణతో ఆధ్యాత్మికత నెలకొంటుందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్, తెలంగాణ రాష్ట్ర లెక్చరర్ల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్‌లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో అయ్యప్ప స్వాములు నిర్వహించిన పల్లకి ఊరేగింపులో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

దళారుల చేతిలో మోసపోతున్న రైతులు



పత్తి తుకాన్ని పరిశీలిస్తున్న సంగెపు బొర్రన్న

నార్నూర్: దళారులు చేతిలో రైతులు మోసపోతున్నారని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలో వారపు సంత కావడంతో స్వయంగా మార్కెట్‌లో ప్రైవేట్ వ్యాపారస్తులు కొనుగోలు చేస్తున్న పత్తి కేంద్రాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుమూల గ్రామాల నుంచి రైతులు పండించిన పంటలను ఆర్థిక అవసరాలు తీర్చుకునేందుకు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకుంటున్నారన్నారు. దళారుల చేతిలో రైతులు మోసపోతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా లైసెన్స్ లేని వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలోట రైతులు నర్మదా, గౌతమ్, దుర్గం గోపి, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

భక్తిభావం పెంపొందించుకోవాలి

తలమడుగు: ప్రతిఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలని మాజీ జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కోడథ్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శబరిమాత ఆశ్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆశ్రమంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో నూతనంగా శబరిమత ఆశ్రమం నిర్మించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం గ్రామస్తులు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకన్న యాదవ్, చిలుకూరి రాధాబాయి, దేవిదాస్, నారాయణరెడ్డి, విలాస్ బాబుఖాన్, తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న మాజీ జెడ్పీటీసీ

సమస్యల పరిష్కారానికి కృషి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, సభ్యులు

ఆదిలాబాద్: టీయూటీఎఫ్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీయూటీఎఫ్ 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి తీసుకువచ్చిన ఉపాధ్యాయ, ఉద్యోగుల పెండింగ్ బిల్లులను మంజూరు చేయించేందుకు కృషి చేస్తానన్నారు. ఇందుకోసం రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి రామకృష్ణారావును కలిసి విన్నవిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా టీయూటీఎఫ్ యూనియన్ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మ లచ్చిరాం, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీకాంత్, జలందర్ రెడ్డిలు, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రఫుల్ చందర్ రెడ్డి, రాథోడ్ బలిరామ్, ముసుకు సంజీవరెడ్డి, పెంట చంద్రమోహన్, యాళ్ల లింగారెడ్డి, పండరినాథ్, నాగన్న, చాట్ల స్వామి, భోజారెడ్డి పాల్గొన్నారు.

'అమిత్‌షా క్షమాపణ చెప్పాలి'

నార్నూర్: అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా క్షమాపణ చెప్పాలని మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు లోఖండే చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద నిరసన చేపట్టారు. రాయిసెంటర్ జిల్లా సార్‌మేడి మెస్రం దుర్గు పటేల్ నిరసనకు మద్దతు తెలిపారు. దళితులు భారీ సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ చిత్రపటాలు ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తు, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు భారతదేశాన్ని కించపరిచేలా ఉన్నాయని మండిపడ్డారు. భారత రాజ్యాంగాన్ని అవమానపరిచిన అమిత్‌షాను వెంటనే బర్తరఫ్ చేయాలన్నారు. కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ దుర్గే కాంతారావు, మాజీ జెడ్పీటీసీ బ్రీజులాల్, తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న నాయకులు

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పల్లకి ఊరేగింపు

తాంసి: మండల కేంద్రంలో బుధవారం అయ్యప్ప స్వాములు పల్లకి ఊరేగింపును భక్తిశ్రద్ధలతో చేపట్టారు. పూలతో అలంకరించిన పల్లకిలో అయ్యప్ప స్వామి ఉత్సవమూర్తిని ఉంచి ఊరేగింపు చేపటారు. మహిళలు మంగళహారతులతో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప నామస్మరణ చేస్తూ స్వాములు ముందుకు సాగారు. కార్యక్రమంలో గురుస్వాములు రాజన్న, సంతోశ్, కృష్ణ, పోచ్చారెడ్డి, లింగన్న, శైలేష్, తదితరులు పాల్గొన్నారు.

మహాపడి పూజ

గుడిహత్నూర్: మండలంలోని శాంతాపూర్‌లో నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు తిరుమల్ గౌడ్ బుధవారం అయ్యప్ప మహాపడి పూజ నిర్వహించారు. వివిధ మండలాల అయ్యప్ప మాలాధారులు పూజలో పాల్గొని భక్తిశ్రద్ధలతో భజనలు చేశారు. కృష్ణ, నరేశ్ గురుస్వాములు వేద మంత్రోచ్చరణలతో మహాపడి పూజ అంగరంగ వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొని మహా ప్రసాదం స్వీకరించి స్వాముల ఆశీర్వాదం పొందారు.



ఊరేగింపులో పాల్గొన్న అయ్యప్ప స్వాములు

వాజ్‌పేయికి ఘన నివాళి



తలమడుగు: లింగి వృద్ధాశ్రమంలో..



ఆదిలాబాద్: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్: ఆదిలాబాద్ జిల్లాతో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయికి అవినాభావ సంబంధం ఉందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వాజ్‌పేయి శత జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ధ్యేయంగా ఆయన కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు బ్రహ్మానంద్, వేణుగోపాల్, చిలుకూరి జ్యోతిరెడ్డి, లాలమున్న, మయూర్ చంద్ర, జోగు రవి, ప్రవీణ్ పాల్గొన్నారు.

తలమడుగు: మండలంలోని లింగి వృద్ధాశ్రమంలో మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్‌పేయి జయంతిని ఘనంగా నిర్వహించారు,. బీజేపీ రాష్ట్ర నాయకురాలు చిట్యాల సుహాసిని రెడ్డి పాల్గొని వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన దేశానికి అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు బోనగిరి స్వామి, జక్కుల ప్రభాకర్, నక్క ధనుంజయ్, ముత్యాల దేవన్న, దాతాజీ కిరణ్, పురుషోత్తం, రవీందర్ రెడ్డి, నాగార్జున రెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

బేల: మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో బుధవారం బీజేపీ, ఏబీవీపీ ఆధ్వర్యంలో మాజీ దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దత్తా నిక్కమ్, బోనిగిరివార్ గణేశ్, రామెల్లి మోరేశ్వర్, ఇంద్రశేఖర్, పెందుర్ రాందాస్, ధర్నే జీవన్, బర్కాడే రాము, ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.



బేల: నివాళులర్పిస్తున్న నాయకులు



నేరడిగొండ: నివాళులర్పిస్తున్న నాయకులు

నేరడిగొండ: మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి వేడుకలను బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి మండల అధ్యక్షుడు సాబ్లే సంతోష్ సింగ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించారని గుర్తు చేశారు.

ఆలయ అభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

కడెం: అభయాంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. బుధవారం మండలంలోని మాసాయిపేట్ గ్రామంలో జరుగుతున్న అభయాంజనేయస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలను ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామస్తుల వినతి మేరకు ఆలయ ప్రహరీ నిర్మాణానికి రూ.ఏడు లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.

కలశంతో శోభాయాత్ర



శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

ఇంద్రవెల్లి: మండలంలోని డొంగర్‌గామ్ గ్రామంలో నూతనంగా నిర్వహించిన హనుమన్ మందిరంలో కలశ ఆవిష్కరణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం సిర్పూర్(యూ) మండలంలోని జిర్లఘాట్ గ్రామానికి చెందిన కుంర దేవ్‌రావ్ మహరాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. డొంగర్‌గామ్, భీంజితండా గ్రామంలో కలశ శోభాయాత్ర చేపట్టారు. గురువారం ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి పూజా కార్యక్రమాలు విజయవంతం చేయాలని గ్రామ పెద్దలు కోరారు.

గ్రామాల్లో నిఘా పెంచాలి



పరిశీలిస్తున్న డీఎస్పీ జీవన్‌రెడ్డి

తాంసి: గ్రామాల్లో అవాంఛనీయ ఘటనలు జరుగకుండా నిరంతరం నిఘా ఉంచాలని ఆదిలాబాద్ డీఎ స్పీ జీవన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. వివిధ కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. స్టేషన్ ఆవరణలో చెట్ల పెంపకంపై సంతృప్తి వ్యక్తం చేశారు. కేసులను త్వరితగతిన పరిష్కారించడంతో పాటు పిర్యాదు చేసేందుకు వచ్చే వారితో మర్యాద పూర్వకంగా ఉండాలన్నారు. అక్రమ రవాణా జరుగకుండా ముందుస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఆయన వెంట ఎస్సై రాధిక, సిబ్బంది భాస్కర్, సాగర్, సంతోశ్, శ్రీనివాస్, చిరంజీవి పాల్గొన్నారు.